నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం 26 నవంబర్ 2023 | SUNDAY, NOVEMBER 26, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 12 PAGES

## ఇందిరమ్మ ఇళ్లలో ఇచ్చింది తక్కువ.. బుక్కింది ఎక్కువ

- తెలంగాణ వెనుకబాటుకు కాంగ్రెస్ పార్టీయే కారణం
- బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం
- ఐదేళ్లలో 2,500 డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఇచ్చాం
- ఖమ్మం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి అజయ్‌కుమార్

12వ పేజీలో



ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్



నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW

## మన్యం ప్రజల అభ్యున్నతే నా ధ్యేయం

బీఆర్ఎస్ హయాంలోనే మెరుగైన జీవన ప్రమాణాలు

నియోజకవర్గ అభివృద్ధికి రూ.30 వేల కోట్లు తెచ్చా..

పులుసుబొంత, మారెళ్లపాడు ప్రాజెక్ట్ పనులకు శ్రీకారం చుట్టా..

మణుగూరు దవాఖానను 'వంద పడకలు'గా మార్చా..

నాకెవరూ పోటీలేరు.. ఎన్నికల్లో విజయం నాదే..

'నమస్తే'తో బీఆర్ఎస్ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు

2

## కేసీఆర్‌తోనే తెలంగాణ సుభిక్షం

- సీఎం సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా
- బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే పేదలకు క్రమబద్ధీకరణ పట్టాలు
- కొత్తగూడెం ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటేశ్వరరావు

12వ పేజీలో



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు

- మూడు గంటల కరెంటు మాటే వద్దు..
- 10 హెచ్‌పీ మోటర్లు పిచ్చి ఆలోచన
- కాంగ్రెస్ పాలనలో పొలాల వద్ద నరకం చూశాం
- ఎండిపోయిన పంటలతో తీవ్రంగా నష్టపోయాం..
- చీకటిరోజులను మర్చిపోలేమంటున్న రైతన్నలు
- బీఆర్ఎస్ పాలనలో సమృద్ధిగా రెండు పంటలు
- నిరంతరాయంగా ఉచిత విద్యుత్
- రైతు ప్రభుత్వం బీఆర్ఎస్‌కే అన్నదాతల పూర్తి మద్దతు



-మధ్య పేజీల్లో..

# కర్షక వ్యతిరేకి కాంగ్రెస్‌ను తరుముడే..

బీఆర్ఎస్ ప్రభుత్వం అడగకుండానే రైతుల అవసరాలన్నీ తీరుస్తోంది. ఏళ్ల నాటి కష్టాలను కళ్లారా చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కరెంటు, నీటి సమస్యను పూర్తిగా రూపుమాపారు. దీంతో రెండు పంటలు పండుతున్నాయి. రైతులు హాయిగా ఉన్నారు. అయితే ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు పిచ్చికూతలు కూస్తున్నారు. అధికారంలోకి వస్తే 3గంటల కరెంటు ఇస్తాం.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోండి అంటూ సాగుపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. ధరణి పోర్టల్‌ను తీసివేసి భూమాత పోర్టల్ పెడతామని, పటేల్, పట్వారీ వ్యవస్థను మళ్లీ తీసుకొస్తామని సిగ్గులేకుండా చెబుతున్నారు. దీంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో రాత్రంతా పొలాల వద్ద కరెంట్ కోసం పడిగాపులు పడిన రోజులను ఎలా మర్చిపోతామని కన్నెర్ర చేస్తున్నారు. సీఎం కేసీఆర్ పాలనలో పాడిపంటలతో తమ జీవితాలు సజావుగా సాగుతున్నాయని, బీఆర్ఎస్ పార్టీకే మా మద్దతు అని నినదిస్తున్నారు. కాంగ్రెసోళ్లను దరిదాపుల్లోకి రానివ్వమని ప్రతిజ్ఞ బూనుతున్నారు. *- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ )*

10

## మీ కరెంటొద్దు.. పాలనొద్దు..

కాంగ్రెసోళ్ల మాటలపై భగ్గుమన్న రైతాంగం

12

## ప్రతి కుటుంబానికీ రూ.5 లక్షల బీమా

రైతుబీమాలా పేదలకు అందించాలన్నదే కేసీఆర్ ఆలోచన

కేసీఆర్‌ను మరోసారి గెలిపిస్తే నూతన మ్యానిఫెస్టో అమలు

అశ్వారావుపేట ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి 'మెచ్చా'



మెచ్చాను గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు